

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## నవంబర్ 8నుంచి మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం

**నెల్లూరు అర్బన్,అక్టోబర్31,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మండలస్థాయిలో నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమాన్ని నవంబర్ 8వ తేదీ నుండఇ షెడ్యూల్ ప్రకారం పంపిణీ ఎంపిక చేసిన మండల కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు.నవంబర్ నెలకు సంబంధించి షెడ్యూల్‌ను కలెక్టర్ విడుదల చేశారు.నవంబర్8వ తేదీన అల్లూరు,10న సైదాపురం,15న ఉదయగిరి,17న దుత్తలూరు,22న ఉలవపాడు,24న అనంతసాగరం,29న వరికుంటపాడు మండల పరిషత్ కార్యాలయాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు.ప్రతి బుధ,శుక్ర వారాలోప్లె ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఎంపిక చేసిన మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు.జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం(స్పందన) తరహాలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈకార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## రెవెన్యూ శాఖలో తహాశీల్దార్‌ల నుండి డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతులు

**నెల్లూరు అర్బన్,అక్టోబర్31,ప్రభాతవార్త** రెవెన్యూ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా 39మంది తహాశీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.రెవెన్యూ శాఖలోకొద్ది నెలల వ్యవధిలోనే 140మంది ఉప తహాశీల్దార్లకు,తహాశీల్దార్లుగాను,105మంది తహాశీల్దార్లను ఉప కలెక్టర్లుగా ప్రభుత్వం పదోన్నతులు కల్పించడంపై ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ ఆసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా అధ్యక్షులు అల్లంపాటి పెంచలరెడ్డి స్పందిస్తూ రెవెన్యూ శాఖలో ప్రభుత్వం కల్పించిన ఈ పదోన్నతులు చరిత్రలో లిఖించదగిన గొప్ప విషయం గా వారు పేర్కొన్నారు.ఈ పదోన్నతుల కల్పించిన ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్ ఈ పదోన్నతుల కొరకు కృషి చేసిన ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబ్రోలు కృష్ణమూర్తి రెవెన్యూ ఉద్యోగుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరుచుకుంటున్నాం.ఉమ్మడి నెల్లూరు జిల్లాలో తహాశీల్దార్‌ల నుండి డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి పొందిన నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ ఆధారిటీలో తహాశీల్దార్లుగా పనిచేస్తున్న తలమంచి వెంకట సునీల్,గుడూరు మండల తహాశీల్దార్‌గా బి.లీలారాణి,ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములునెల్లూరు జిల్లా శాఖ తరుపున ప్రత్యేక అభినందనలు తెలియపరుసున్నాం.

## మానవ తప్పిదం వలనే రైలుకు ప్రమాదం



**కోవూరు,అక్టోబర్31 ప్రభాతవార్త :** వాల్తేరు డివిజన్ పరిధిలోని విజయనగరం ప్రాంతంలో జరిగిన రైలు ప్రమాదాన్ని పరిశీలిస్తే మానవ తప్పిదం వలనే జరిగి ఉంటుందని రైల్వే శాఖ రిటైర్డ్ స్టేషన్ మేనేజర్ ఎస్‌కే షాజహాన్ అన్నారు. కోవూరు మండలం పడుగుపాడులో మంగళవారం ఆయన మాట్లాడుతూ లోకో పైలెట్ అధిక వేగంతో నడిపినట్లు కనిపిస్తుందన్నారు. ఆటోమేటిక్ సిగ్నల్స్ ఒక వేళ తప్పుగా చూపించినా లోకో పైలెట్ , సహాయ లోకో పైలెట్ అప్రమత్తంగా వ్యవహరించినట్లయితే ఈ ప్రమాదం జరిగేది కాదన్నారు. సౌత్ ఈస్టర్న్ రైల్వే పరిధిలోకి వచ్చే ఈ ప్రాంతం వాల్తేరు డివిజన్ సీఆర్‌ఎస్ విచారణకు రైల్వే శాఖ ఆదేశించడం జరిగిందన్నారు. సీఆర్‌ఎస్ విచారణలో పూర్తిస్థాయిలో సమాచారం వస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా రైల్వే శాఖ ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

## చంద్రబాబుపై మద్యం కేసు సిగ్గుచేటు



**నెల్లూరు అక్టోబర్ 31, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై మరలా మద్యం కేసు పెట్టడం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ ఓట్లను వైసీపీ చెందిన బిఎల్‌ఓలు తొలగిస్తున్నారని వాటిని సరిచేసుకోవాల్సిన బాధ్యత ఆయా బూత్ పరిధిలో ఉన్న నాయకులందన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైసీపీ చేస్తున్న అరాచకాలు, అక్రమాలు, ధౌర్జన్యాలు, దోపిడీలను ప్రజలకు తెలియచేయాలన్నారు. చంద్రబాబునాయుడుని అక్రమ అరెస్టు చేసి జైల్లో పెట్టించడమే కాకుండా, ఇప్పటి వరకు బెయిలు రాకుండా చేసి, బెయిలు వచ్చిన మరుక్షణమే ఆయనపై మద్యం కేసును పెట్టడం జగన్ చేస్తున్న అరాచకాలకు ఇది పరాకాష్టన్నారు. పై దేవుడన్నాడని అన్ని చూస్తూంటాడని, జగన్ చేస్తున్న పాపాలకు త్వరలోనే శిక్ష అనుభవించాల్సి వస్తుందని ఆయన విమర్శించారు.

## చంద్రబాబు బెయిల్ రావటంతో కోర్టులపై గౌరవం పెరిగింది



**నెల్లూరు,అక్టోబరు31 ప్రభాతవార్త-వైద్యం** తమ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై అధికార వైకాపా ఎన్ని కు ట్రలు, కుతంత్రాలు పనిన్నా చివరికి ప్రజాస్వామ్యం గెలిచిందని తమ అధినేతకు మధ్యంతర బెయిల్ మంజూరు కావటం హర్షనీయమని తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు, మాజీ మంత్రులు సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ,ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మిలు పేర్కొన్నారు. తెలుగుదేశం,జనసేన పార్టీల తోలి సమన్వయ కమిటి సమావేశంలో వీరు పాల్గొని మాట్లాడారు. తమ అధినేతకు బెయిల్‌రావటం పట్ల రాష్ట్ర ప్రజలు సంభరాలు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ బెయిల్ మంజూరుతో కోర్టులపై గౌరవం పెరిగిందన్నారు. ఇది ప్రజా విజయమని కొనియాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రజలను పాలించటం మరిచిపోయి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలను వేదించటమే ద్యేయంగా పెట్టుకున్నారని, వీరి అకృత్యాలకు తట్టుకోలేక అనేమంది ఆత్మహత్యలకు పాల్పడారని, మరికొందరు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోయారన్నారు. మరి కొందరు ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎదిరించినందుకు గానూ జెళ్లలో మగ్గుతున్నారన్నారు. ప్రజా స్వామ్యంలో మాట్లాడే హక్కును కూడా ఈ ముఖ్యమంత్రి హరించి వేశారని, రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఎదిరించి వారిపై దాడులు, ఆర్థికమూలాలలను దెబ్బతీయడం, కక్ష్య రాజకీయాల చేయటం పరిపాటిగా మారిపోయిందన్నారు. దేశం మెత్తం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలు అవుతుంటే కేవలం మన రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలు అవుతుందని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో ఇరు పార్టీల కలయికతో ప్రజా ప్రభుత్వం ఏర్పాటుచేయటం ఖాయమని వైకాపాకు తగిన గుణపాలం నేర్పిస్తామన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో తమకు అండగా నిలిచిన జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని ఏపీఎన్‌జిఓ నెల్లూరు శాఖ డిమాండ్



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్31,ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ఎన్‌జీఓ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మన్నేపల్లి పెంచలరావు నాయుడు,వెంకటస్వామిల అధ్యక్షతన నెల్లూరు నగర కార్యవర్గ సభ్యులందరితో జరిగిన సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించి,ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ అక్టోబర్ 26 బెంగుళూరు నుండి విజయవాడకు వెళ్తున్న ఆటోనగర్ ఆర్‌టిసి డిపోకు చెందిన ఏపి 16జడ్ 0702 ఏపిఎస్ఆర్‌టిసి బస్సు డ్రైవర్ బీఆర్ సింగ్‌పై కొందరు దుండగులు అతి దారుణంగా భౌతిక దాడి చేసి విచక్షణా రహితంగా వారిని గాయపరిచి ఆసుపత్రిపాలు చేసిన సంఘటనను ఏపీయన్‌జీఓఅసోసియేషన్ ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లాశాఖ,నగరశాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు.ఏ స్థాయి ప్రభుత్వ ఉదోయగిపైన కూడా ఇలాంటి భౌతిక దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు,అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయవర్మ,ఆర్గనైజింగ్ కార్యదర్శి రామకృష్ణ ,గిరిధర్,విజయకుమార్,సువర్ణ,కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో ఘర్షణ- కేసు నమోదు

**వలేటివారిపాలెం అక్టోబరు 31, ప్రభాతవార్త** మండలంలోని ఉప్పలపాడులో సంపతి చినవెంకటేశ్వర్లు సంపతి రమణయ్య కుటుంబాల మద్య పొలంగట్ల విషయంలో సోమవారం రాత్రి భూవివాదం చోటుకుంది.

దీంతో వాగ్వాదం శృతిమించి ఘర్షణకు దారితీసింది. ఈ దాడిలో గాయపడ్డారు సంపతి రమణయ్య,సుశీల గాయపడ్డారు.వీరిని కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలిచారు.వైరివర్గాల పోలీసులకు పిర్యాదుచేసుకున్నారు. వీరి పిర్యాదు మేరకు వలేటివారిపాలెం ఎస్సై మహేంద్రనాయక్ కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

# నిధులు సాధించడంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి దిట్ట

### - ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**బుచ్చి అక్టోబర్ 31 ప్రభాతవార్త** నిధులు సాధించడంలో కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దిట్ట అని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశంసించారు.బుచ్చిరెడ్డిపాళెంలో అమృత -2 పథకం ద్వారా 85 కోట్లతో నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి మంచినీటి పథకం ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. కోవూరు నియోజకవర్గానికి ప్రసన్నకుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా దొరకడం నియోజకవర్గం ప్రజల అదృష్టమని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో సంగం బ్యారేజి నుండి బుచ్చిరెడ్డిపాళెంకి త్రాగునీటి పథకం 85 కోట్లతో మంజూరు కావడం చాలా గొప్ప విషయమని అన్నారు. అలాగే బుచ్చిరెడ్డిపాళెంలో కోటి రూపాయాల నిధులతో బెజవాడ గోపాల్‌రెడ్డి పార్కును అభివృద్ధి చేయడం ఈ రెండిటికి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి,బెజవాడ గోపాల్‌రెడ్డి పేర్లు పెట్టడం ప్రశంసించదగ్గ విషయమని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తు రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో నడిపిస్తున్న గొప్ప ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు.రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని, ఎంపిగా నన్ను మంచి మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అలాగే ముఖ్యమంత్రిగా మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ఆ స్దానంలో కూర్చోబెట్టాలని అన్నారు.అనంతరం కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతు ఈ మంచినీటి స్కీం ను మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, మున్సిఫల్ మంత్రికి, ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీలక్ష్మీకి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ స్కీం ను బుచ్చిరెడ్డిపాళెంలో ప్రతిపాదించింది టంగుటూరు మల్లికార్జునరెడ్డి అని ఆయనను అభినందించారు. ఈ స్కీం ఏర్పాటు చేసినందువల్ల ప్రతి ఇంటికి కుళాయి వస్తుందని అన్నారు. బుచ్చినగరపాలక పంచాయితీ ప్రజలు నాపైనమ్మకంతో బుచ్చిలో 18 మంది కౌన్సిలర్లు గెలవడం చాలా సంతోషం అని అన్నారు. నగరపాలక పంచాయితీ అభివృద్ధికి మా కౌన్సిలర్లందరు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నారని అన్నారు.అనంతరం నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సు ప్రజ మాట్లాడుతు ఎమ్మెల్యే ప్రసనన్న ఏది చేసి ఒక చరిత్ర అని కొనియాడారు. ఎన్నికలలో గెలిచిన వెంటనే బుచ్చిరెడ్డిపాళెంను మున్సిపాల్టీ చేశారు,సెంట్రల్ లైటింగ్ వేయించారు, రొడ్లు,డ్రైన్‌లు మంజూరు చేయించారు.పార్కును అభివృద్ధి చేశారు. 85 కోట్లతో మంచినీటి పథకం మంజూరు చేశారు. మరోసారి ఎమ్మెల్యే ప్రసనన్నను,ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు. నగర చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, ఇందుకూరుపేట నాయకులు కళ్యాణ్‌రెడ్డి, యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి ,జొన్నవాడ దేవస్ధానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు , తహసిల్దారు సుధీర్,ఎంపిడిఒ పెంచలశ్యామ్, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ,వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి,వైస్ చైర్మన్ షేక్ షాహుల్, టౌన్‌అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండల కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి,కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం, పఠాన్‌నస్రీన్, చీర్లప్రసాద్‌యాదవ్,కో ఆప్షన్ మెంబర్ చీర్ల ప్రసాద్‌యాదవ్, మోర్ల మురళీ, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, కౌన్సిలర్ కంతా అనంతమ్మ,కత్తి శ్రీదేవి,నాగరాజు,కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ,జొన్నవాడదేవస్ధానం ట్రస్టు బోర్డు మెంబర్లు గుంటూరు కామేశ్వరమ్మ, రఘురామయ్య, కో ఆప్షన్ మెంబర్ షేక్ ఇర్షాద్, బిట్రగుంట ప్రమీలమ్మ,కౌన్సిలర్ రహమత్,మైనార్టీనాయకులు రహమత్,పఠాన్ మహబూబాషా, వైసిపినాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నివారణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం



**నెల్లూరు అర్బన్,అక్టోబర్31,ప్రభాతవార్త** బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాల పట్ల ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే బాల్యవివాహాలు జరగకుండా,వాటిని నిరోదించేందుకు అవకాశం ఉంటుందని,అందుకనుగుణంగా జిల్లాలో ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నివారణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోదించేందుకు ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ,గ్రామ,వార్డు స్థాయి నుండి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులందరూ బాల్య వివాహాలను నిరోదించేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో అన్ని సచివాలయాల వారీగా గ్రామ,వార్డు స్థాయి బాల్య వివాహాల నిరోదక కమిటీల ఏర్పాటు పట్ల జిల్లా కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, నవంబర్ 1నాటికి జిల్లాలో పూర్తిస్థాయి గ్రామ,వార్డు స్థాయి బాల్య వివాహాల నిరోదక కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.బాల్య వివాహాలను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన 1098 టోల్ ఫ్రీ నంబర్‌పై ప్రజలందరూ అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామ,మండల,జిల్లా స్థాయిలోజరిగే సమాఖ్య సమావేశాలకు హాజరగు స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులందరికీ బాల్య వివాహాలవలన కలిగే అనర్ధాల పట్ల అవగాహన కలిగించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీఆర్డిఏ పిడిని ఆదేశించారు.స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో కూడా బాల్య వివాహాల నిరోదంపై చర్చించాలన్నారు.గ్రామ,వార్డు స్థాయిల్లో సంబంధిత సచివాలయాల మహిళా పోలీసులు,పరిపాలన కార్యదర్శులు,మండలస్థాయి ఎంపీడీవోలు,మండల విద్యాధికారులు,బాధ్యత తీసుకుని బాల్య వివాహాలను నిరోదించేందుకు కృషి చేయాలన్నారు.రెవెన్యూ డివిజనల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి డివిజన్ స్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి సమావేశాలు నిర్వహించి బాల్య వివాహాలను నిరోధించేందుకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించాలని జిల్లా కలెక్టర్ ఆర్.డి.ఓను ఆదేశించారు.ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్ధ కమిషనర్ వికాస్‌మర్మత్,అసిస్టెంట్ కలెక్టర్ సంజనా సింహ,జిల్లా రెవెన్యూ అధికారి లవన్న,నెల్లూరు ఆర్డిఓ మాలోల,డీఆర్డిఎ,మెప్మా పీడీలు సాంబశివారెడ్డి,రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు మనిషికి నీరాజనం





**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 31, ప్రభాతవార్త** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు, భారతదేశ ఉక్కు మనిషి స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి(నేషనల్ యూనిటీ డే) వేడుకలను పురస్కరించుకుని యూనిటీ రన్ నిర్వహించారు. పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు 500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో జెండా ఊపి యూనిటీ రన్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి, నగరంలోని స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు నిర్విరామంగా పరిగెత్తిన ఎస్పీ. భారతదేశ ఉక్కు మనిషి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ, ఇతర అధికారులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది, యువతతో దేశ అంతర్గత భద్రతకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. దేశ సమైక్యత, సమగ్రతను అంకితభావంతో కాపాడిన ఉక్కు మనిషి సంకల్పాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని, మహాత్ముల ఆశయాల వల్ల నేడుమనం స్వేచ్ఛగా, ఐక్యంగా జీవిస్తున్నాము. భారతదేశంలోని అన్ని ప్రాంతాలు భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదాన్ని చాటుతూ స్వాతంత్ర్యం వచ్చే నాటికి రాజరిక పాలనలో ఉన్న 565 సంస్థానాలను స్వాతంత్ర్యం పొందిన తరువాత కేవలం ఒక్క సంవత్సరం కాలంలోనే భారతదేశంలో తన ధైర్య సాహసాలతో అన్ని సంస్థానాలను విలీనం చేసి, భారతదేశ సమైక్యతకు పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి, దేశ ప్రధమ హోమ్ మినిస్టర్ పటేల్ అని పేర్కొన్నారు. దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలు కీలక పాత్ర పోషించి, ఎనలేని సేవలందించి చరిత్ర పుటల్లో అగ్రస్థానంలో నిలిచారని స్పష్టం చేశారు. దేశ వాసులందరం 31, అక్టోబర్‌న రాష్ట్రీయ ఏక్తా దివస్‌గా జరుపుకుంటున్నామని తెలిపారు. దేశానికి పటేల్ అందించిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని, దేశ ఐక్యత, సౌభ్రాతృత్వం, అంతర్గత భద్రతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని తెలిపారు. దేశానికి ఎన్నో విధాలుగా సేవలందించిన పటేల్ 1950వ సంవత్సరం డిసెంబర్ 15న తుది శ్వాస విడిచారని తెలిపారు. రన్ ఫర్ యూనిటి, రాష్ట్రీయా ఏక్తా దివస్ ప్రతిజ్ఞ, మార్చ్ ఫాస్ట్ మొదలగు కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం-జనసేన కలయికతో ప్రజా ప్రభుత్వం ఏర్పాటుచేయటం తథ్యం

**-ఇరు పార్టీల కలయికకు ప్రజల్లో విశేష స్పందన లభిస్తుంది**
**-ఓటమి భయంతోనే చంద్రబాబును అరెస్టుచేశారు**
**-చంద్రబాబుకు బెయిల్ రావటంతో వైకాపా గుండెల్లో గుబులు ప్రారంభం**
**-టిడిపి-జనసేన సమన్వయ కమిటి సమావేశంలో నాయకుల వెల్లడి**



**నెల్లూరు,అక్టోబరు31 ప్రభాతవార్త-విద్య** మంగళవారం నగరంలోని స్దానిక ముత్తుకూరుగేట్ సెంటర్‌లోని ఓ కళ్యాణమండపంలో తెలగుదేశంపార్టీ, జనసేన పార్టీల తొలి సమన్వయ కమిటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మంత్రులు అమర్‌నాద్‌రెడ్డి, పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,తాళ్లపాక రమేష్‌రెడ్డిలతోపాటూ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు నెలవల సుబ్రమణ్యం, పాశం సునీల్‌కుమార్,కరుగొండ్ల రామకృష్ణ, మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీ, నాయకులు అబ్దుల్ అజీజ్,కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తాళ్లపాక అనూరాధా లు హాజరైయ్యారు. జనసేన పార్టీనుండి జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌చెన్నారెడ్డి, రాష్ట్ర నాయకులు అజయ్‌బాబు, బాలకృష్ణ, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్, అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి, నాయకులు ఏటూరి రవికుమార్, పావుజెన్నిచంద్రశేఖర్‌రెడ్డి, హరిరెడ్డి, నలిశెట్టి శ్రీదర్,నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు హాజరై ఉమ్మడి కార్యాయరణపై చర్చించి రానున్న ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా కలిసి పనిచేయ్యాలన్ని, ముఖ్యమంత్రి ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేఖిస్తూ, ప్రజా వ్యతిరేఖ విదానాలను ఎండగట్టాలని తీర్మానించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం సమన్వక కమిటి సభ్యులు మాజీ మంత్రి అమర్‌నాద్‌రెడ్డి మాట్లాడుతు తెగుదేశం-జనసేనల కలయికతో ప్రజా స్వామ్యం మరింత బలపడిందన్నారు. తమ ఇరుపార్టీల కలయికకు ప్రజల్లో విశేషస్పందన లబిసు _ందన్నారు. ప్రజల్లో తమకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక, ఓటమి భయంతోనే చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాక్షస ఆనందం పొందారని, ఏడు పదుల వయస్సులో రాష్ట్రం కోసం నిస్వార్ధంగా కష్టపడిన చంద్రబాబును అరెస్టుచేయటం దారుణమన్నారు. అలాగే చంద్రబాబు అరెస్టుపై పవన్‌కళ్యాణ్ స్పందించిన తీరు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో ఇరు పార్టీలు సమన్వయంతో పనిచేసి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తామని తెలిపారు. మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డిలు మాట్లాడుతు వైకాపా పెద్దలు ఎన్ని కుయుక్తులు పనిన్నా చంద్రబాబుకు బెయిల్‌రావటం జరిగిందని, ఇది ప్రజా విజయమన్నారు. కక్షపూరిత రాజకీయాలకు చంద్రబాబు అరెస్టే ప్రత్యక్ష్య నిదర్శనమి తెలిపారు. నేటి నుండి జిల్లాలో ఉమ్మడిగా కలిసి ప్రజల్లోకి వెళతామాని పేర్కొన్నారు. జనసేన నాయకులు బాలకృష్ణ, మేములపాటి అజయ్‌లు మాట్లాడుతు ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సామాన్య, ధనిక, మద్యతరగతి అనే తేడా లేకుండా అన్నీ వర్గాల వారు నయకయాతన పడుతున్నారన్నారు. అభివృద్ధిని అటకెక్కించిన ముఖ్యమంత్రి పాలన అంటే కేవలం అప్పులు తెచ్చి డబ్బులు పంచి పెట్టి ఖజానాను కాలీ చేస్తూ ఇదే పాలన అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌చెన్నారెడ్డి మాట్లాడుతు తమ పార్టీ అధినేత ఆదేశాల మేరకు ఉమ్మటి కార్యచరణ తొలి సమావేశానికి హాజరు కావటం జరిగిందన్నారు. ఇంద మంది పెద్దలు తమతో కలిసి అడుగులు వేసేందుకు ముందుకు రావటం సంతోషదాయకమన్నారు. నేటినుండి తెలుగుదేశం, జనసేనల ఉమ్మడి కార్యాచరణపై ఇంటిటికి తిరిగి ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, ఉమ్మడి మానిఫెస్టోను సైతం త్వరలోనే ఆవిష్కరించనున్నామని పేర్కొన్నారు. రాక్షస పాలనకు చరమగీతం పాడే వరకుతమ ఐక్య కార్యాచరణకిముగింపు ఉండదని, ఇరు పార్టీల కలయికతో రానున్న ఎన్నికల్లో జిల్లాలోని అన్నీ స్ధానాలను గెలిచి అధినేతకు బహుమతిగా అందిస్దామని ఆశాభావం వ్యక్తంచేశారు. డివిజన్ స్థాయి నుండి గ్రామస్థాయి వరకు, మండల స్థాయినుండి నియోజకవర్గస్థాయి వరకు అందరిని కలుపుకుంటూ పోయి గెలుపుకోసం కృషిచేస్తామన్నారు.

## సంగంలో టిడిపి నేతల సంబరాలు



**సంగం అక్టోబర్ 31 ప్రభాతావార్త** : చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరు కావడంతో మండలకేంద్రమైన సంగంలోని టిడిపినాయకులు పెద్దఎత్తున బాణా సంచిని కాల్చి సంబరాలు నిర్వహించారు. స్వీట్లు పంచుకున్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ నాయకులు గుళ్ళపల్లి శ్రీనివాస్‌యాదవ్, దయాకర్‌గౌడ్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మంజూల, ఉక్కాల శ్రీనివాసులు, కాకు వెంకటేశ్వర్లుయాదవ్, శ్రీనివాసులుచౌదరి, వెంగారెడ్డిపాళెం సుధాకర్‌రెడ్డి, మెట్టు విజయకృష్ణారెడ్డి, పలువురు టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమశిలలో టిడిపి నాయకుల సంబరాలు



**అనంతసాగరం, అక్టోబర్31 ,ప్రభాతవార్త** : అనంతసాగరం మండలం సోమశిల బస్టాండ్ సెంటర్‌లో మంగళవారం టిడిపి అధినేత , మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెయిల్‌పై విడుదలైన సందర్భంగా సోమశిల టిడిపి నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా బాణాసంచా తో మోతల మధ్య మిఠాయిలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గువ్వల పెంచలయ్య, పార్థసారధినాయుడు, రహమతుల్లా, పొంగూరు మురళి, జంజం నారాయణ, పోకల శ్రీనివాసులురెడ్డి, అబ్దుల్ రెహమాన్, ఉదయగిరి శ్రీకాంత్, చంటి, యోగు ప్రసన్న , తెలుగుదేశం అభిమానులు పాల్గొన్నారు .

## మర్రిపాడులో టిడిపి నాయకుల సంబరాలు

**మర్రిపాడు, అక్టోబర్31, ప్రభాతవార్త** : మర్రిపాడు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో టిడిపి మండల అధ్యక్షుడు ఆరికట్ల జనార్ధన్‌నాయుడు ఆధ్వర్యంలో జాతీయ తెలుగుదేశం నాయకులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ హైకోర్టు మధ్యాంతర బెయిల్ ఇచ్చినందుకు హర్షిస్తూ సంతోషం వ్యక్తం చేసిన మర్రిపాడు మండల టిడిపి నాయకులు , కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు, బాణా సంచా పేల్చి సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మర్రిపాడు మండల టిడిపి నాయకులు , కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## చేజర్ల మండలంలో టిడిపి నాయకుల సంబరాలు

**చేజర్ల, అక్టోబర్31, ప్రభాతవార్త** : ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో మంగళవారం రాత్రి రాజమండ్రి సెంట్రల్ జైల్ నుండి విడుదల కావడంతో చేజర్ల మండలంలో టిడిపి నాయకులు , కార్యకర్తలు సంబరాలు జరిపారు. ఈసందర్భంగా చేజర్ల బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాణాసంచా మోతలతో స్వీట్లు పంచుకొని సంబరాలు నిర్వహించారు. టిడిపి నాయకుడు రావి పెంచలరెడ్డి , చేజర్ల మండల టిడిపి అధ్యక్షుడు రావి లక్ష్మీనర్సారెడ్డి ఆధ్వర్యంలో ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. నాగులవెలటూరు టిడిపి సీనియర్ నాయకుడు వేలూరు కేశవచౌదరి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు స్వీట్లు పంచుకొని బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ షేక్ మస్తాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. యనమదల గ్రామంలో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. మండలంలోని చాలా గ్రామాల్లో టిడిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. టిడిపి నాయకులు రావి కృష్ణారెడ్డి, అరవగ్రోపిరెడ్డి సోమవరపు హజరత్తయ్య, కొమ్మి మస్తాన్‌నాయుడు, నోటి వెంకటేశ్వర్‌రెడ్డి, కొమ్మి రమేష్‌నాయుడు, కొమ్మి చెంచయ్య, కొమ్మి చిన్నపనాయుడు, నోటి తిరుపతిరెడ్డి , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

**అనంతసాగరం, అక్టోబర్31, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన అనంతసాగరంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వల్లభాయ్ పటేల్‌చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతీ కార్యదర్శి మోహన్‌కిషోర్, వైసిపి నాయకులు పెయ్యల ఈశ్వరయ్య, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు .

## ఏంటి తెగ ఆరాటపడుతున్నావ్...ఓవరాక్షన్ మానుకో

**జలదంకి, అక్టోబర్31, ప్రభాతవార్త** : తెలుగుదేశంపార్టీ శ్రేణులు జరుపుకుంటున్న సంబరాల సందర్భంగ ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎం.ఎల్.ఎ బొల్లినేని వెంకటరామారావు ఎస్.ఐ ఆదిలక్ష్మిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. నేతలు కార్యకర్తలు నినాదాలజోరుపెంచిఒక్కసారిగ కె.యు రోడ్‌మీదకు వచ్చారు. దీంతో అక్కడేవున్న ఎస్.ఐ వారిని వారించే ప్రయత్నం చేశారు. అంతే బొల్లినేని ఏంటి తెగ ఆరాటపడుతు న్నావు, ఓవరేక్షన్ మానుకో అంటు రుస, రుస లాడారు. రాష్ట్రం మొత్తం ఈరోజు సంబరాలలో మునిగితేలుతుంది. అదేక్రమంలో ఇక్కడకూడ ఏదో కొద్దిసేపు వుండి వెళుతారు అంతదానికే ఏంటి అంటు అగ్రహించారు. మొన్న వై.సి.పి వారు సంబరాలు చేసుకోలేదా అపుడుకూగా ఇలాగే వ్యవహరించారా అని సూటిగ ప్రశ్నించారు. ఎపుడండీ అయిన మాకు పార్టీలతో పనేంటి విధినిర్వహణలో భాగంగ మాద్యూటి మేంచేస్తాయు అంతేగాని అంటుండగానే కొందరు నాయకులు ఎస్.ఐ తో మరింత వాదనకు దిగారు. దీంతో అక్కడ కొద్దిపాటి టెన్షన్ వాతావరణం నెలకొంది. రోడ్‌మీదకు వచ్చారు పైగా ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తున్నారు కాబట్టి కలుగజేసుకోవలసి వచ్చింది అంతేకాని మాకేంటని ఎస్.ఐ బదులిచ్చింది. దీంతో బొల్లినేని రాండయ్యా ప్రక్కన చేసుకుందాం అంటు అందరిని అక్కడినుంచి నిష్క్రమింపజేయడంతో వివాదం సద్దుమణిగింది.



## గిరిజన కుటుంబానికి రెడ్‌క్రాస్ చేయూత

**జలదంకి, అక్టోబర్31, ప్రభాతవార్తః** జలదంకి మండలం తిమ్మసముద్రం అంబేత్కర్ గిరిజన కాలనీలో ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి వీధినపడిన తలపల దుర్గాప్రసాద్ కుటుంబానికి జలదంకి మండల రెడ్‌క్రాస్‌శాఖ చేయూతనిచ్చింది. తక్షణ సహాయ సామగ్రి వంట పాత్రలు, టార్పాలిన్‌పట్ట, వత్తుల స్టౌవ్, తదితర గృహోపకరణాలను అందజ ేశారు. ఈసందర్భంగ మండల రెడ్‌క్రాస్ చైర్మన్ వడ్డే శ్రీనాద్‌రెడ్డి మాట్లాడుతు రెడ్‌క్రాస్ నెల్లూరు జిల్లాశాఖ, కావలి సబ్‌డివిజన్ శాఖల సహకారంతో ఈసాయం చేశామని తెలిపారు. తన వ్యక్తిగత సాయకింద 5వేల రూపాయల నగదు గతంతో బాదిత కుటుంబానికి అందజేశామని వివరించారు. ఈకార్యక్రమంలో జలదంకి రెడ్‌క్రాస్ కోశాదికారి పువ్వాడ సురేష్, కాలని ప్రాదమిక పాఠశాల ఉపాద్యాయుడు చలమయ్యలు పాల్గొన్నారు.



## వెంగలరావు నగర్‌లో గడపగడపకు కార్యక్రమం

ఉదయగిరి, అక్టోబర్31, ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని వెంగల రావునగర్ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉదయగిరి సమన్వయకర్త ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి నిర్వహించారు. ఉదయం 9గంటలకే గ్రామాన్ని చేరుకున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ప్రతి ఇంటిని సందర్శించి వారి సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. వారికి జగనన్న ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ ఫలాల కార్డును అందిస్తూ 2024లో జరిగే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించి జగనన్నను మరోసామి ముఖ్యమంత్రిని చేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంతో ఓపికగా ప్రతి ఇక్కరి నుండి సమస్యలు వింటూ వారు కోరిన విధంగా తాగునీటి సమస్య తీర్చడానికి మరొకబోరును వెంటనే మంజూరు చేయించారు. అదే విధంగా జగనన్న కాలనీల గురించి తమకు రాలేదని కొంతమంది ఫిర్యాదు చేయగా అక్కడ ఎంపీడీవో ఈశ్వరమ్మతో మాట్లాడి వారి సమస్యలను తీర్చే విధంగా ఆదేశాలు జారీ చేశారు. వెంగల్‌రావునగర్ ఎస్సీ కాలనీకి చెందిన కొందరు తమకు స్మశాన భూమి సమస్యగా ఉందని తెలుపగా ఎమ్మార్వో తాను శ్రీనివాసులురెడ్డితో మాట్లాడి వెంటనే సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతయ్య, మాజీ సర్పంచ్, వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ అమర్‌నాథ్‌రెడ్డి, వైసీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు బెయిల్‌పై టిడిపి నేతల హర్షం

**వరికుంటపాడు, అక్టోబర్31, ప్రభాతవార్త ః** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు గత యాభైరెండు రోజులుగ రాజమండ్రి సెంట్రల్‌జైల్లో వుండి మంగళవారం మధ్యంతర బెయిల్‌పై విడుదలైన సందర్భంగ స్తానిక బస్టాండ్ సెంటర్‌లో మండల కన్వీనర్ చంద్రా మదుసూదన్‌రావు ఆధ్వర్యంలో టి.డి.పి శ్రేణులు సంబరాలు జరుపుకొని హర్షం వ్యక్తంచేశారు. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధిని ఏకతాటిపై చేసి 45 సంవత్సరాల సుదీర్ఘరాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబును అరెస్ట్ చేయడం దుర్మార్గపు చర్యని నేడు బయిల్‌పై రావడం ఆనందదాయకమన్నారు. అనంతరం స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుయువత అధ్యక్షుడు మజ్జె లక్ష్మీ నారాయణ, నాయకులు పోకా మహేశ్వరరావు, నాదేండ్ల రాజ, పాలకొల్లు విజయ భాస్కర్‌రెడ్డి, కొండల్‌రావు, ఆంధ్ర శివరామిరెడ్డి, పాద మాధవరావు, ఆరికొండ వెంకటరత్నం, వెంగళ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వైసిసి మైనార్టీ సెల్ అధ్యక్షులుగా మున్నా



**సీతారామపురం అక్టోబర్ 31 ప్రభాతవార్త** : సీతారామపురం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్టు మున్నా (నాయబ్ రసూల్) ను నియమించినట్లు మండల వైసిపి కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి మంగళవారం తెలిపారు. సీనియర్ పాత్రికేయులు అయినటువంటి మున్నా సేవలను మండలంలో మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి వినియోగించుకునేలా నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సూచనల మేరకు మున్నాను మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియమించడం జరిగిందని అన్నారు. మున్నా నియామకం పట్ల మండల వైస్ ప్రెసిడెంట్ బసిరెడ్డి కృష్ణారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ బాలినేని మాబయ్య, అయ్యవారిపల్లి సర్పంచ్ దుర్గాప్రసాద్‌యాదవ్, మైనార్టీనాయకుడు ఖాసింపీర, హర్షం వ్యక్తం చేశారు.

## బుచ్చి టిడిపీ సంబరాలు

**బుచ్చి అక్టోబర్ 31 ప్రభావార్త** : చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరు కావడంతో మండలకేంద్రమైన బుచ్చిరెడ్డిపాళెంలోని టిడిపినాయకులు పెద్దఎత్తున బాణా సంచిని కాల్చి సంబరాలు నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో కేకునుకట్ చేసి అందరికి పంచిపెట్టారు. పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు దొడ్ల కోదండరామిరెడ్డి, తాళ్ల నరసింహస్వామి, బండ్లకొండయ్య, జూగుంట పురుషోత్తమ్మ్, వల్లూరు శ్రీనివాసులు, దుగ్గిశెట్టి హరినాద్, మీరావళి, నెల్లూరు దయాకర్‌రెడ్డి, రాజేష్, ఇమ్మడిశెట్టి సుబ్బారావు, వింజం మహేష్‌నాయుడు, వింజం శంకర్, పలువురు టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## చంద్రబాబునాయుడు విడుదలతో సంబరాలు

**వలేటివారిపాలెం అక్టోబరు 31, ప్రభాతవార్త** : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు స్కిల్ డెవలప్‌మెంటుకేసులో 4వారాలపాటు హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడంపట్ల వలేటివారిపాలెంలో పలువురు హర్షం వ్యక్తంచేశారు. మండల టీడీపీ ఆధ్వర్యంలో బస్టాండు సెంటర్‌లో కార్యకర్తలు, నాయకులు బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం, సీనియర్ నేతలు వలేటి నరసింహం, కొంకా రమేష్, కొంకా చిరంజీవి, యల్లమందల మహేష్, కాకుమాని ఆంజనేయులుతోపాటు పలువురు పాల్గొన్నారు. అదేవిధంగా తెదేపా మండల అధ్యక్షుడు మాదాలలక్ష్మినరసింహం ఆధ్వర్యంలో మండలంలోని చుండి, బడేవారిపాలెం, పోకూరు, శాఖవరం, శింగమనేనిపల్లె నలదలపూపరు, పోలినేనిపాలెం, కలవళ్ల తదితర గ్రామాల్లో కార్యకర్తలు ఆనందోత్సవాల మధ్య బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచుకున్నారు.

## త్వరలో చంద్రబాబుకు క్లీన్‌చిట్‌తో చరిత్రాత్మక తీర్పు

**వలేటివారిపాలెం అక్టోబరు 31, ప్రభాతవార్త** : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు త్వరలో క్లీన్‌చిట్ రాబోతుందని నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ తెలిపారు. చారిత్రాత్మక తీరు ్పతో ఆయన కడిగిన ముత్యంలాగా ప్రజల్లో చెరగని ముద్రవేసుకోబోతున్నారని ఆయన తెలిపారు. ఇందుకు నిదర్శనమే ఆయనకు మధ్యంతర బైలు మంజూరైందని రాజేష్ చెప్పారు. తద్వారా న్యాయం గెలవబోతుందన్నారు చేయని నేరానికి ఆయనను 53రోజులు పాటు నిర్బంధించడం వైసీపీ పైశాశత్వానికి అద్దం పడుతుందన్నారు. త్వరలో ఆయనకు ఖ్యాష్ పిటిషన్ రద్దు ద్వారా న్యాయం జరుగుతుందన్న ప్రగాఢ విశ్వాసం ప్రకటించారు. వైకాపా సృష్టించిన కక్షపూరిత కృత్రిమ స్కాంవలన భవిష్యత్‌లో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు కుంటుపడే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నేత శ్రీహరి, సింహాద్రి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## చంద్రబాబునాయుడు బెయిల్‌పై సర్వత్ర సంబరాలు

**మనుబోలు, అక్టోబర్31, ప్రభాతవార్త ః** తెలుగుదేశంపార్టీ అదినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి బైయిల్ రావడంతో టి.డి.పి నాయకులు మంగళవారం హర్షం వ్యక్తంచేస్తు సంబరాలు చేసుకున్నారు. షుమారు 53రోజులు జైల్లో వున్న చంద్రబాబుపట్ల పార్టీ నాయకులు నిరసనలు చేస్తూ బైయిల్ వస్తుందా రాదా అన్న మీమాంసలో ఎట్టకేలకు బైయిల్ రావడంతో నాయకుల ఆనందానికి అవధులు లేవు. పార్టీ అధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి తిరుపతి పార్లమెంటు కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి, చేరెడ్డి కోదండరామిరెడ్డి సానివెంకటరమణయ్య, పార్టీ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. కోదండరామపురంలో బాణాసంచాకాల్చి తమ సంతోషాన్ని వ్యక్తంచేసుకున్నారు. ముద్దుమూడిలో వర్ధినేని మస్తాన్‌నాయుడు ఆధ్వ ర్యంలో చంద్రబాబు బెయిల్‌పట్ల కార్యకర్తలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. కాగితాలపూరు గ్రామంలో మాజీ నీటి సంఘ అధ్యక్షుడు మిడిచర్ల వెంకటరమణారెడ్డి, చల్లగిరి చిట్టిబాబు సమక్షంలో కార్యకర్తలకు స్వీట్లు పంచి పెట్టా రు. బుదవారంరోజు చంద్రమోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు పార్టీ నాయకులు సమావేశం కావడానికి ఏర్పాట్లు చేస్తుస్తున్నారు.

## చంద్రబాబు విడుదలతో టిడిపి శ్రేణులు సంబరాలు



**అల్లూరు, అక్టోబరు 31 ప్రభాతవార్త** : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జైలు నుండి విడుదలైన సందర్భంగా అల్లూరు మండలంలోని టిడిపి శ్రేణులు మంగళవారం అల్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్ సెంటర్ వద్ద స్వీట్లు పంచుకొని బాణాసంచా పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బీద గిరిధర్ మాట్లాడుతూ రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడుదలైన సందర్భంగా అల్లూరు మండలంలోని టిడిపి శ్రేణులు ఎంతో ఉత్సాహంగా మండల కేంద్రానికి చేరుకుని సంబరాలు చేసుకోవడం సంతోషంగా వుందని తెలిపారు. చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులు ఎన్నటికీ నిలబడవన్నారు. ప్రభుత్వం ఎటువంటి సాక్షాదారులు చూపించలేకపోయిందని తెలిపారు. రాబోయే ఎన్నికలలో జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మండల తెలుగుదేశం నాయకులు బండి శ్రీనివాసులురెడ్డి, బుర్లా కృష్ణారెడ్డి, ఆట తిరుమల, అలగర రమణయ్య, నజీర్‌బాషా, తోట శ్రీహరి, ఏగూరు శ్రీనివాసులు, నీలపరెడ్డి హరీష్‌కుమార్‌రెడ్డి, కావలి జగన్మోహన్‌రావు, రామిశెట్టి కృష్ణచైతన్య, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీకి ఘన నివాళి



**ఉదయగిరి, అక్టోబర్31, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని కాంగ్రేస్‌పార్టీ కార్యాలయంలో ఉదయగిరి కాంగ్రేస్ పార్టీ ఇన్‌చార్జి దుద్దుకూరి రమేష్‌నాయుడు ఇందిరాగాంధీ వర్థంతి సందర్భంగా ఆమె ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు మహిళగా ప్రసిద్ధి గాంచిన ఇందిరాగాంధీ ఆ నాటి రాజకీయ పరిస్థితులలో ఎక్కడా కూడా తలొగ్గకుండా పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషిచేసిన త్యాగమూరి అని కొనియాడారు. ఆమె తన జీవితం మొత్తం దేశంకోసం దారపోసిఆఖరికి తన ప్రాణాలను సైతం దేశంకోసం అర్పించిన మహీ ధీరవనిత అని కొనియాడారు. ఆమె కుటుంబం మొత్తం దేశంకోసం పాటుబడ్డారని రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా ఎన్నుకుంటే ఇందిరమ్మ రాజ్యం ఈ దేశానికి లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నేతలు దేవి, ప్రసాద్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## గండిపాలెం సర్పంచ్‌గా కల్పన



**ఉదయగిరి, అక్టోబర్31, ప్రభాతవార్త** ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామ సర్పంచ్‌గా గొల్లపల్లి కల్పన నీయమితులైయ్యారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరిని ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నుకోవడంతో మొదటి రెండున్నర సంవత్సరం రాపల్లి భారతి సర్పంచ్‌గా పదవికాలం ముగి యడంతో మిగిలిన రెండున్నర సంవత్సరం నూతన సర్పంచ్‌గా గొల్లపల్లి కల్పన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గండిపాలెం గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా నాపై నమ్మకం ఉంచి నన్ను సర్పంచ్‌గా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ఎంపీపీ గుంటుపట్టి మాలకొండయ్య చౌదరి, మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య, అండదండలతో తాను ఈ స్థానానికి చేరుకున్నానని వారు ఇరువురికి తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తనకు ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు తెలిపినందుకు సంతోషంగా ఉందని తెలిపారు.

## టీడీపీ పార్టీ శ్రేణులు సంబరాలు



**సైదాపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త** జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా మండల టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు సైదాపురంలోని బస్టాండ్ ప్రాంతంలో న్యాయం గెలిచింది అంటూ బాణసంచా పేల్చి మంగళవారం సంబరాలు నిర్వహించారు. మండల తెలుగురైతు అధ్యక్షులు కేపీ రాజు, టీడీపీ యువత మండల అధ్యక్షులు పద్దాల కిరణ్‌కుమార్, వెంకటగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన రమేష్‌బాబు, నాయకులు వెంకటేశ్వర్లు, శివ, పవన్, మురాజ్, పెంచలయ్య, జీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి విశేషపూజలు



జలదంకి, అక్టోబర్31, ప్రభాతవార్తఃజలదంకిలో వేంచేసియున్న శ్రీవీరాంజనేయ స్వామికి మంగళవారం విశేషపూజలు నిర్వహించారు. చంద్రగ్రహణ అనంతరం ఆశ్వయుజ, బహుళ తదియను పురష్కరించుకొని ఆలయశుద్ధి స్వామివారికి స్నపన వంటి ప్రత్యేక పూజలుచేసి భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు. స్వామి కార్యాన్ని ఆలయ ప్రధాన అర్చకులు బ్రాహ్మణక్రాక తిరువేంగళాచార్యులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహింపచేసి మన్ననలను పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాత దండా అనిల్ వారి బ్రదర్స్ ప్రతిఏడాది ఇలాంటివిచేసి గ్రామస్తులచే కొనియాడబడడం విశేషం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా నిర్వాహకులు రామాల చెంచురెడ్డి తదితరులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.

## తల్లిదండ్రుల పేరు మీద అన్నదానం చేయడం పుణ్యప్రదం



**కావలి రూరల్, అక్టోబరు 31 ప్రభాతవార్త** తల్లిదండ్రుల పేరు మీద అన్నదానం చేయడం పుణ్యప్రదమని అమ్మ ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు నున్నా మురళి తెలిపారు. మంగళవారం సంస్థ ఆధ్వర్యంలో కావలి సమీపంలోని పెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీ, శివరామసుబ్బయ్యనగర్ గిరిజనులు వంద మందికి తాటిచెట్లపాళెం గ్రామానికి చెందిన ప్రళయకావేరి గోపాల్ భార్య జ్యోతి, మనుమడు రుద్రాన్ష్‌లు స్వర్గీయ ప్రళయకావేరి కొండయ్య వర్ధంతి సందర్భంగా బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం సామాజిక కార్యకర్త కుంతూరు శ్రీనివాసులు మాట్లాడుతూ తల్లిదండ్రులను ప్రతి ఒక్కరు పూజిస్తే వారికి సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. కాటంగారి అరుణ, విజయలక్ష్మి, గిరిజనులు పాల్గొన్నారు.

## 31వ వార్డులో మంచాల ఆధ్వర్యంలో సంబరాలు



కావలి రూరల్, అక్టోబరు 31 ప్రభాతవార్త మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి బెయిల్ మంజూరైన సందర్భంగా కావలి 31వ వార్డులో ఆ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ మంచాల ప్రసాద్ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంచాల ప్రసాద్ మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ఎటువంటి అవినీతి చేయలేదని ఆయనను అక్రమంగా నిర్బంధించడం జరిగిందని తెలిపారు. ఆయన బెయిల్‌పై విడుదల కావడం ఎంతో సంతోషంగా వుందన్నారు. రానున్న ఎన్నికలలో టిడిపి అఖండ మెజార్టీ సాధించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు కావడం తథ్యమన్నారు. వార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఎల్‌ఒలతో సమీక్షా సమావేశం



వింజమూరు, అక్టోబర్31, ప్రభాతవార్త : వింజమూరు మండలంలోని బిఎల్‌ఒలతో సమీక్షా సమావేశం మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయో నిర్వ హించారు. ఈ సమావేశానికి ఎఇఆర్ఒ ఎం.రాజారమేష్‌ప్రేమ్‌కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో తప్పులు సరిచేసే సమయంలో ప్రభుత్వ నిబంధనలను పాటించాలన్నారు. ఫారం 6,7,8 పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇప్పటికే ఓటర్‌లిస్ట్ పబ్లికేషన్ అయ్యిందని , ఫైనల్ పబ్లికేషన్ జనవరి 5న జరుగుతుందన్నారు. ఫారం 6 ఓటు నమోదు, ఫారం 7 మరణాలు, డూప్లికేట్, ఫారం 8 అడ్రస్ కరెక్షన్‌ను డిసెంబర్ 9వ తేదీ లోపు అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన బూత్ పరిధిలో నిస్పక్షపాతంగా విధులు నిర్వహించాలని తహసిల్దార్ చొప్పారవీంద్రబాబు తెలిపారు .ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదల సందర్భంగా ఉదయగిరిలో సంబరాలు



**ఉదయగిరి అక్టోబర్31, ప్రభాతవార్త** : మండలకేంద్రమైన ఉదయగిరి బస్టాండ్ సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబునాయుడు విడుదల అయిన సందర్భంగా టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని రామారావు ఆధ్వర్యంలో టిడిపి యువ కార్యకర్తలు, నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించి పెద్దఎత్తునటపాసులు పేల్చి ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌ను జై సిబిఎన్ అనే నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బొల్లినేని రామారావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి, జగన్మోహన్‌రెడ్డికి ఇక బ్యాడ్ టైమ్ స్టార్ట్ అయ్యిందని వైసీపీ పార్టీ నామరూపాలు లేకుండా తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలోని ప్రజలను మోసం చేస్తూ వస్తున్న మేకపాటి కుటుంబాన్ని ఎవరూ నమ్మో పరిస్థితుల్లో లేరని, రాబోయే రోజుల్లో మేకపాటి కుటుంబంలో నుండి ఎవరూ గెలిచే పరిస్థితి లేదన్నారు. ఇదే సందర్భంగా పోలీసులపై కూడా ఘాటు వ్యాఖ్యలు చేసిన బొల్లినేని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విర్రవీగుతున్న ప్రతిపోలీసులు గుర్తుపెట్టుకుంటామని హెచ్చరించారు. అనంతరం పొన్నెబోయిన చెంచల్‌బాబు యాదవ్ మాట్లాడుతూ నిన్నటి రోజున ఉదయగిరిలో మేకపాటి వారు నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర ఎవరి గురించి అని అడిగారు. 8మండలాలు గల నియోజకవర్గంలో మీరు నీయమించిన మండల కన్వీనర్లలో ఒక్కరైనా మీరుఅంటున్న సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి ఉన్నారా అని యద్దేవా చేశారు. ఉదయగిరి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్ మాట్లాడుతూ మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విడుదలవ్వడం వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని నిజం గెలిసిందని తెలుగుదేశం పార్టీ విజయాన్ని 2024లో ఎవ్వరూ ఆపలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మధ్యంతర బెయిల్‌పై బోగోలులో సంబరాలు

**బిట్రగుంట, అక్టోబరు 31 ప్రభాతవార్త** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబునాయుడుకు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అనారోగ్య కారణాల వల్ల మధ్యంతర బెయిల్ రాష్ట్ర హైకోర్టు మంజూరు చేయడంతో మండలంలోని టిడిపి శ్రేణులు మంగళవారం బోగోలు బజారు సెంటర్‌లో సంబరాలు నిర్వహించారు. మండల పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి సాక్షాధారాలు లేకుండా గత 52 రోజుల నుండి చంద్రబాబునాయుడుని రాజమండ్రి జైలులో రిమాండ్ ఖైదీగా నిర్బంధించారన్నారు. త్వరలో న్యాయమూర్తులు ఎలాంటి ఆధారాలు లేని కేసుల నుండి చంద్రబాబునాయుడుని పూర్తి స్థాయిలో విడిచిపెట్టి న్యాయం చేస్తారని తెలిపారు. కడిగిన ఆణిముత్యంలాగా బయటకు వస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబుతో పాటు కోదూరు వెంకటేశ్వర్లరెడ్డి, పైడి హర్ష, ఆవుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోసం పనిచేస్తా



**కావలి రూరల్, అక్టోబరు 31 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కండువ కప్పుకున్నా కప్పుకోకపోయినా టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోసం పనిచేస్తానని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ తెలిపారు. నారా చంద్రబాబునాయుడుకి కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో పసుపులేటి సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం కావలి ట్రంకురోడ్డులోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పసుపులేటి మాట్లాడారు. ఈ రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడుతున్న చంద్రబాబునాయుడు అంటే తనకు ఎంతో ఇష్టమని తెలిపారు. ఆయన కోసం పనిచేస్తున్నానని తెలిపారు. చంద్రబాబునాయుడుకి బెయిల్ మంజూరు కావడం సంతోషంగా వుందన్నారు. తెలుగు ప్రజల కోసం పెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు ప్రజలు గర్వించదగిన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. రానున్న రోజులలో కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆంధ్ర రాష్ట్రాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్తారని తెలిపారు. న్యాయం గెలిచింది అనడానికి చంద్రబాబుకు బెయిల్ రావడమే నిదర్శనమన్నారు. సూర్యుడు తూర్పున ఉదయించడం ఎంత నిజమో నారా చంద్రబాబునాయుడు తప్పు చేయడు అన్నది అంతే నిజమని తెలిపారు. ఇప్పటి నుంచి వైసిపి పార్టీకి న్యాయం ఏ విధంగా వుంటుందోనని ప్రజలు తెలియజేయాలన్నారు. ఇక నుండి తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలు అన్ని సజావుగా జరుగుతాయని తెలిపారు.

## 2న సర్వాయపాళెం జెడ్పీ హైస్కూలులో మల్లకుంబ్ సెలక్షన్స్

**కావలి రూరల్, అక్టోబరు 31 ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్‌జిఎఫ్ఐ ఆధ్వర్యంలో కావలి రూరల్ మండల సర్వాయపాళెం జెడ్పీ హైస్కూలులో నవంబరు 2వ తేది మల్లకుంబ్ సెలక్షన్స్ అండర్ 19 బాలుర, బాలికలకు నిర్వహించడం జరుగుతుందని ఎస్‌జిఎఫ్ఐ నెల్లూరు జిల్లా సెక్రటరీ తెలి పారు. నెల్లూరు జిల్లాలోని అన్ని పాఠశాలల యాజమాన్యాలు, వ్యాయామ ఉపాధ్యాయులు మీ విద్యార్థులను సమాయత్తం చేసుకొని ఆ రోజు ఉదయం 11 గంటలకు కల్లా విద్యార్థుల జనన ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డును తప్పక తీసుకురావాలని కోరారు. మిగిలిన వివరాలకు 9441378186 సెల్ నెంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.

## చంద్రబాబుకు బెయిల్ రావడంతో స్వీట్లు పంపిణీ చేసిన మండవ

**కావలి రూరల్, అక్టోబరు 31 ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు మధ్యంతర బెయిల్ మంజూరు కావడంతో తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి, దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు మండవ వెంకట్రావు మంగళవారం దివ్యాంగుల కాలనీలో పేదలకు, దివ్యాంగులకు స్వీట్లు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండవ మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు జైలు నుండి ఎప్పుడెప్పుడు బయటకు వస్తారా అని ప్రజలు ఎదురుచూశారన్నారు. ఆ రోజు వచ్చినందుకు చాలా సంతోషంగా వుందన్నారు. న్యాయం గెలుస్తుందనడానికి చంద్రబాబునాయుడు బెయిల్ రావడం ఒక నిదర్శనమని తెలిపారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

## ఈ భవనాన్ని ఉపయోగించుకోరా ..?

**కోవూరు, అక్టోబర్31 ప్రభాతవార్త :** ప్రభుత్వం స్థలంలో ఉన్న ఉపయోగించని బడే కదా వాడుకుంటే ఏమవుతున్న ఉద్దేశంతో గతంలో ఎంతో మందికి విద్యాబుద్ధులు అందించిన ప్రస్తుతం వాడుకలో లేని పాఠశాల భవనాన్ని పశువులు కట్టే మందగా ఉపయోగించుకుంటున్న సంఘటన కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ పరిధిలోని సివిల్ సప్లయిస్ గోదాముల సమీపంలో నెలకొంది. గతంలో ఈ ప్రాంతంలో ఉన్నపాఠశాల భవనం ఎంతోమంది విద్యార్థులకు చదువు చెప్పే భవనంగా ఉండేది. కాలక్రమేనా అది మరమ్మతులకు గురి కావడంతో సమీపంలోనే నూతన భవనాన్ని నిర్మించి అందులోకి పాఠశాలను మర్చారు. గత కాలంగా ఈ భవనం నిరుపయోగంగా ఉండడంతో ఈ ప్రాంత వాసులు దానిని పశువుల పాకగా ఉపయోగించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రస్తుతం ఈ భవనాన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



## శ్రీకృష్ణుడే జగద్గురువు

**కోవూరు, అక్టోబర్31 ప్రభాతవార్త :** భగవద్గీను బోధించిన శ్రీకృష్ణుడే జగద్గురువు అని త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి ఇందు జ్ఞానవేదిక అధ్యక్షుడు డి. సురమౌళి తెలిపారు. కోవూరు మండలంలోని వేగూరు, సీతారామపురం, వసంతపురం గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచి విద్యార్థులు కూడా భగవద్గీత పారాయణంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ప్రదీప్, శ్రీదేవి, అవినాష్, సునీల్, అన్నపూర్ణ, రఘురామయ్య, తదితరులు ఉన్నారు.

## ఎన్నో పోరాటాల ఫలితంగా కార్మికుల హక్కులు వచ్చాయి




**కావలి, అక్టోబరు 31 ప్రభాతవార్త** ఎన్నో పోరాటాల ఫలితంగా కార్మికులకు ఉపయోగపడే చట్టాలతో పాటు హక్కులు, రక్షణ కలిగాయని ఎఐటియుసి ఉపాధ్యక్షులు చిన్ని రాజగోపాల్ తెలిపారు. కావలి మున్సిపల్ కార్యాలయం వద్ద ఎఐటియుసి 104వ ఆవిర్భావ దినోత్సవాల్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో మున్సిపల్ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఎఐటియుసి జెండాను రాజగోపాల్ ఆవిష్కరించి మాట్లాడారు. ముంబాయి నగరంలో మొదటి వ్యవస్థాపక మహాసభ జరిగిందన్నారు. మొదటి అధ్యక్షుడుగా లాలాజపతిరాయ్ వున్నారన్నారు. ప్రథమ సమ్మె 1827లో దేశ కార్మిక వర్గం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మల్లి అంకయ్య, సిపిఐ కావలి నియోజకవర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుంజి కిషోర్, కావలి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండ్లూరి ఆదినారాయణ, తన్నీరు వెంకటేష్‌లు మాట్లాడారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చి కార్మికులకు తీరని అన్యాయం ఈ ప్రభుత్వాలు చేస్తున్నాయని విమర్శించారు. గత పదేళ్ల కాలంలో కార్పొరేట్లు తీసుకున్న 25 లక్షల కోట్ల రుణాలను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. అయితే కార్మిక వర్గానికి ఎటువంటి ప్రయోజనం కలగలేదన్నారు. కార్మిక వర్గానికి ఎఐటియుసి అండగా వుంటుందని తెలిపారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, అక్టోబర్31 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజ నేయస్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాతఃకాలమునే స్వామి వా రికి ఆలయ ప్రధాన అర్చకులు నాగ రాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కలికి భాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## పౌష్టికాహార లోపం పిల్లలపై ప్రత్యేక దృష్టి

**కోవూరు, అక్టోబర్31 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యన భ్యసిస్తున్న చిన్నారుల్లో పోషకాహార లోపంతో బాధ పడుతున్న పిల్లలపై సంబంధిత అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరులోని పెళ్లకూరు కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం కోవూరు సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5 సంవత్సరాలు లోపు ఉన్న చిన్నారుల యొక్క ఎత్తు, బరువులు తప్పక తీయాలన్నారు. వారి వివరాలను ఒక ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చే యాలన్నారు. రక్తహీనతతో బాధ పడుతున్న గర్భవతులు, బాలింతలను గుర్తించి వారికి పోషకాహార విలు వలపై మరింత అవగాహన పెంచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గృహ సందర్శనల ద్వారా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను తప్పక నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.



## సర్దార్ పటేల్ జీవితం ఆదర్శం

**కోవూరు, అక్టోబర్31 ప్రభాతవార్త :** భారతదేశ తొలి హోం మంత్రి, ఐక్యభారత నిర్మాత సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాన్ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని నరసింహమూర్తి అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం ఆ మహనీయుని జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాల భారతదేశాన్ని నిర్మించడంలో ఆయన చూపిన చొరవ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. అటువంటి ఉక్కు మనిషి యొక్క జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



## రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండాలి

**కోవూరు, అక్టోబర్31 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని పొదుపు గ్రూపులు రికార్డు రిజిస్టర్ల నిర్వహణ పారద౯్శకంగా ఉండేలా సీసీలు ప్రత్యేక దృష్టి పెట్టాలని వెలుగు ఏపీఎం వెంకటస్వామి అన్నారు. కోవూరులోనిసంఘమిత్ర కార్యాలయంలో మంగళవారం మండల పరిధిలోని అన్ని గ్రా మాలకు సంబంధించిన సీసీలతో ప్రత్యేక సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా గ్రా మా ల్లో ఎవరైనా మహిళలు పొదుపు గ్రూపులో చేరకుండా ఉంటే అటువంటి వారిని గుర్తించి వారందరూ పొదుపు గ్రూ పుల్లో చేరేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను వారి ఆర్థికాభి వృద్ధి పెంపుదలకు ఖర్చు పెట్టేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా సీసీల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో సీసీలు రాజశేఖర్, రాము, సౌరీ, తదితరులు ఉన్నారు.



## గీతాంజలిలో రాష్ట్రీయ ఏకతా దివస్ వేడుకలు

**కోవూరు, అక్టోబర్31 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ప్రముఖ స్వాతంత్ర్య పోరాట యోధుడు, మాజీ హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏకతా దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ ఉక్కు మని షిగా ప్రసిద్ధి గాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత జాతి సమైక్యతకు, ప్రదేశిక సమగ్రతకు ఎనలేని సేవలు చేశారన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత అనేక రాజ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసేందుకు విశేషమైన కృషి చేశారన్నారు. విశాల భార తాన్ని ఒకే పరిపాలనా కేంద్రానికి తెచ్చి జాతీయ సమైక్యతకు దోహదం చేశారన్నారు. మెకానికల్ విభాగం అధిపతి పి. కుమార్‌బాబు, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి మురళీకృష్ణలు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విభాగాధిపతులు, విద్యార్థులు ఉన్నారు.



## సాగునీటి కాలువలో గుర్రపు డెక్కను తొలగించాలి

**నెల్లూరు అక్టోబర్ 31, ప్రభాతవార్త-వైద్యం** త్వరలో జరగనున్న ఐఏబీ సమావేశంలో సాగునీటి కాలు వలో గుర్రపు డెక్కను తొలగించాలని, ప్రధాన అజెం డాగా చర్చించాలని జలవనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె నాగరాజుకు భారతీయ జనతా పార్టీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్, బీజే పీ ప్రకృతి వైపరీత్యాల శాఖ రాష్ట్ర సభ్యుడు మండల ఈశ్వరయ్యలు నగరంలో హరనాథపురం కూడలిలో ఉన్న ఆ కార్యాలయంలో ఆయనకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాభావం కారణంగా సోమశిల, కండలేరు జలాశయాల్లో నీటి వనరులు తక్కువగా ఉన్నాయని, ఈ తరుణంలో నవంబర్ మొదటివారంలో జరిగే ఇరి గేషన్ అడ్వైజరీ బోర్డ్ సమావేశంలో రైతులకు అందించే ప్రతి నీటి చుక్కా దుర్వినియోగం కాకుండా కాపా డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిర్వహణ లోపం వల్ల సాగునీటి కాలువలు అన్నింటిలో గుర్రపు డెక్క నీటి పారుదలకు అడ్డంకిగా ఉందన్నారు. సోమశిల నుంచి సాగునీటి కాలువలకు విడుదల చేసే నీరు ఐఏబీ సమావేశంలో తీర్మానించిన విధంగా రైతులందరికీ నీరు అందే వాస్తవ పరిస్థితి లేదన్నారు. గుర్ర పు డెక్క అడ్డంకి మూలంగా కాలువలకు మొదటి భాగంలో ఉన్న రైతులు నీటిని అవసరానికి మించి విని యోగించుకుంటారని, గతంలో గుర్రపు డెక్క తొలగించని కారణంగా 10టీఎంసీల నీరు దుర్వినియోగం అయ్యిందని ఆయన గుర్తు చేశారు. ఈ విషయాన్ని దృష్టిలో అధికారులు ఉంచుకోవాలన్నారు. గుర్రపు డెక్క మూలంగా నీరు సాగునీటి కాలువల నుంచి పొలాల్లోకి పొంగిపొర్లుతాయని, నీటి దుర్వినియోగాన్ని అరికట్టడం కోసం గుర్రపు డెక్కను తక్షణమే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.



## న్యాయవిజ్ఞాన సదస్సు

**ముత్తుకూరు, అక్టోబర్31, ప్రభాతవార్త** హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం నెల్లూరు జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి. యామిని ఆదేశాల ప్రకారం జిల్యా న్యాసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిడ్ జడ్జ్ కె. వాణి ఆధ్వర్యంలో ముత్తుకూరు మండలం గొల్లవీధి ఎస్టీ కాలనీలో న్యాయవిజ్ఞాన సదుస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జి కె. వాణి మాట్లాడుతూ భారతదేశంలో వ్యక్తుల మధ్య వచ్చే తగాదాలు కోర్టు ద్వారా పరిష్కరించడానికి అధిక కాలం పట్టడమే కాక అధిక శ్రమ ఖర్చులతో కూడాన పని సాధారణ ప్రజల ఖర్చును భరించలేరు పేదరికం, సామాజికంగానూ, ఆర్థికం గానూ వెనుకబడిన నిర్లక్షరాస్యత మొదలైన కారణాలతో పౌరునికి న్యాయపాలన అందుబాటులోలేదన్నారు. ఎమ్మార్వో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీవో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.




## ఉదయగిరిలో జగనన్న ఆరోగ్య సురక్ష

**ఉదయగిరి, అక్టోబర్31, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని బిట్-3 సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీడీవో డి. ఈశ్వరమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల షాజుద్దీన్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఆర్థిక భారం లేకుండా ఇంటివద్దకే వైద్యాన్ని అమలు చేసే పథకాన్ని తీసుకుని వచ్చినమన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని ప్రతి ఒక్కరికి విద్యా, వైద్య రంగాలలో సంక్షేమ ఫలాలు అందాలని జగనన్న ఆకాంక్ష అని తెలిపారు. జగనన్న ఆరోగ్యసురక్షలో భాగంగా ప్రతి ఇంటిని పలు విడతలుగా సచివాలయ సిబ్బంది సందర్శించి వారి ఆరోగ్య స్థితిగతులను బట్టి వారికి ఉచిత వైద్యం, మందులను అందించడం జరుగుతుందని వైద్యపరంగా మెరుగైన వైద్యం అవసరమైన వారికి కార్పొరేట్ స్థాయి ఆసుపత్రికి సిఫారసు చేసి ఉచితం వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క పేదవాడు కూడా వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో ఉండకూడదని తన కుటుంబం ఆర్థికంగా నలిగిపోకూడదని జగనన్న ప్రవేశపెట్టిన ఈ పథకం దేశంలో ఎక్కడా లేదని కొనియాడారు. ఐసిడిఎస్ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్ పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## చంద్రబాబు విడుదలైన సందర్భంగా బైక్ ర్యాలీ



**నెల్లూరు అక్టోబర్ 31, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బెయిలుపై జైలు నుంచి విడుదలైన సందర్భంగా రూరల్ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజను బుజబుజనెల్లూరులో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం వం దలాది బైకులతో ర్యాలీ నిర్వహించి, ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకుని, భారీ ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సురాబత్తిన రవీంద్ర, మోటపల్లి బాలకృష్ణ, సిద్ధయ్య, చిన్న ఆంజనేయులు, రేగుంట మణి, కోటేశ్వరరావు, జయరామ్‌రాజు, ముజీర్, మీరయ్య, ఎద్దుల ప్రసాద్, మాతంగి శ్రీనివాసులు, రసూల్‌బాషా, నవీన్, మహేష్, గౌతమ్, సుభాని, పర్వీన్, బుజ్జి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నిజాయితీకి నిదర్శనం చంద్రబాబు




**నెల్లూరు అక్టోబర్ 31, ప్రభాతవార్త-వైద్యం** నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని టీడీపీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు కొనియాడారు. మంగళవారం నగరంలోని 47వ డివిజనులోని డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో చంద్రబాబు జైలు నుంచి విడుదల సందర్భంగా స్వాగతం మాజీ ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ మచ్చలేని చంద్రుడు మా నాయకుడు చంద్రబాబన్నారు. దీనిని పురస్కరించుకుని గుప్తాపార్కులో సెంటర్లో బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట భాస్కర్, సరోజనమ్మ, పద్మ, పవిత్ర, మురళిరెడ్డి, వజ్రావతమ్మ, రెహమాన్, సందూరు శివ, మునిశేఖర్, నమూరు గోపి, వీరమల్లు చంద్ర, సుధా, మునికుమార్, చిన్నయాదవ్, బొల్లోల చంద్ర, సిద్ధకళాచారి, మన్నార్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మాటలు స్ఫూర్తి దాయకం



**నెల్లూరు అక్టోబర్ 31, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెయిలుపై విడుదలై మాటలాడిన మాటలు నాకు ఎంతో స్ఫూర్తి దాయకమని తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చంద్రబాబు బెయిలుపై విడుదల సందర్భంగా చంద్రబాబు నాయుడు కటౌట్‌కి పాలాభిషేకం చేసి, దీపాలు వెలిగించి, ఆయనకు బూడిద గుమ్మడి కాయలతో దిష్టి తీశారు. అనంతరం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ అక్రమ కేసులు, అరెస్టులు, వేధింపులతో 73 ఏళ్ళు వయస్సున్న చంద్రబాబుని ఎన్నిరకాలుగా వేధించినా మొక్కవోని ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ఈరోజు బెయిలుపై బయటకు తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. చంద్రబాబుకి మద్దతుగా వీధుల్లోకి వచ్చి పోరాటాలు చేసి, గృహాల్లో ఉండి ప్రార్దనలు చేసిన కోట్లాదిమందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు జైల్లో ఉన్న సమయంలో ఆయనకు అండగా నేనున్నానంటూ ముందుకు వచ్చిన జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలను ఎమ్మెల్యే తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గ నేతలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డి భేషరతుగా పురందేశ్వరికి క్షమాపణ చెప్పాలి

**నెల్లూరు అక్టోబర్ 31, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధ్రీశ్వరికి వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి భేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పాలని భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కరణం సుభాషిణి డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని గాంధీబొమ్మ కూడలిలో మహిళామోర్చా ఆధ్వర్యంలో వైసీపీ డౌన్‌డౌన్ అంటూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ పెద్దఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సుభాషిణి మాట్లాడుతూ రాష్ట్రాన్ని మత్తు ముంచెత్తుతూ, అక్రమ మద్యాన్ని ప్రోత్సాహిస్తున్న వైసీపీ ప్రభుత్వంలోని ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజల కోసం కాకుండా పదవులు కోసం ఇతర పార్టీల నేతలని ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఇప్పటి వరకు ఈ చేతకాని దద్దమ్మ ప్రభుత్వాన్ని చూడలేదన్నారు. వైసీపీ చేస్తున్న అవినీతి గురించి మాట్లాడితే, ఉన్నతమైన ఎంపీ పదవిలో ఉండి, ప్రస్టేషన్‌లో మా నాయకురాలు అయిన పురంధ్రీశ్వరిని విచక్షణ మరచి, అధికారమధంతో నీచంగా మాట్లాడడం మహిళాలోకం తలదించుకునేలా ఉందన్నారు. అక్రమాలను ప్రశ్నిస్తే వైసీపీ నేతలకు నీచమైన మాటలు మాట్లాడడం పరిపాటిగా మారిందని ఆమె మండిపడ్డారు. అనంతరం భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ విజయసాయిరెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పకపోతే నీపై లీగల్‌గా వెళ్ళాల్సి వస్తుందని బీజేపీ హెచ్చరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రబోలు రాజేష్, ఎన్ యశ్వంత్ సింగ్, జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహనాయుడు, జిల్లా కార్యదర్శి సీహెచ్ ప్రవీణ కుమార్, జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ సుజనా, ఉపాధ్యక్షురాలు మెరి, సోషల్ మీడియా కన్వీనర్ మౌనిక, కోశాధికారి రమణమ్మ, మోర్చా అధ్యక్షులు అశోక్, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## జలదంకిలో తెలుగుదేశం సంబరాలు

**జలదంకి, అక్టోబర్31, ప్రభాతవార్త:** టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి మద్యం తర బెయిల్ రావడంతో తెలుగు దేశంపార్టీ మంగళవారం మండలకేంద్రమైన జలదంకిలో సంబరాలు జరుపు కుంది. అపార్టీ మండల అధ్యక్షుడు పులిగుంట మధుమోహ హన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల అగ్రనాయకులు వంటేరు జయచంద్రారెడ్డి, పూనూరు భాస్కర్‌రెడ్డి, కంచర్ల వినోద్‌నాయుడు, మాదిరెడ్డి సుబ్బారెడ్డి పచ్చా పెంచ౯ల్‌నాయుడు, ఉన్నం రవి, మద్దూరు శ్రీనివాసులరెడ్డి, ఏగూరి రఘు తదితరులు స్తానిక ఆర్.టి.సి బస్టాండ్ సెంటర్‌కు చేరుకున్నారు .బాణాసంచాపేలుస్తు జైబాబు, జైజైబాబు వంటి నినాదాలు చేశారు. అదేసమయంలో ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎం.ఎల్.ఎ బొల్లినేని వెంకటరామారావు కావలినుంచి కలిగిరివైపు వెళుతు జలదంకిలో పార్టీనాయకులు జరుపుకుంటున్న సంబరాలలో జాయిన్ అయ్యారు. బొల్లినేనిని చూచి కార్య కర్తలు మరింత కేరింతలు కొడుతు నినాదాల జోరుపెంచారు. అందరికి బొల్లినేనేస్వీట్లు అందజేసి తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు.



## న్యాయదేవత గెలిచింది...బొల్లినేని

**జలదంకి, అక్టోబర్31, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి మద్యంతర బెయిల్ రావడం మాకు చాలా సంతోషంగ వుందిన్యాయదేవత గెలిచిందని ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ బొల్లినేని వెంకటరామారావు అన్నారు. మంగళవారం ఆయనజలదంకిలో మాట్లాడుతు ఈసైకో జగన్ ఇప్పటికైనా బుద్ధితెచ్చుకొని నాయకుల్ని, ప్రజల్ని ఇబ్బందిపెట్టే విధానం మార్చుకోకపోతే మూల్యంచెల్లించుకోక తప్పదని హెచ్చరించాడు. ఏతప్పు చేయని మానేత చంద్రబాబునాయుడిపై రాజకీయ కక్షతో తప్పుడు కేసులు బనాయించావు, చూశావుగ మొన్న హైదరాబాదులో స్వఛ్చందంగ లక్షలాదిమంది వచ్చి నిరసనకు దిగారు. అది మానాయకుడిమీద జనాలకున్న అభిమానమని అన్నారు. పోలీసులకు ఒకటే చెబుతున్నా మేము ప్రశాంతంగ సంబరాలు చేసుకుంటున్న మామీదకు పోలీసులు రౌడీల్లాగ వస్తున్నారు. మీరు వళ్ళు దగ్గరపెట్టుకొని ఎంతవరకు వుండాలో అంతవరకే వుండండి నాలుగు నెలల్లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తుంది ఎవరైతే ఓవర్ యాక్షను చేస్తారో వాళ్ళందరి సంగతి తేలుస్తామని హెచ్చరించారు. ఆరోజు చంద్రబాబు నాయుడికి బైయిల్ వచ్చిందని మాపార్టీ శ్రేణులు సంతోషంతో బయటికి వస్తే పోలీసులు మామీదకు వస్తారా రేపు రాబోయేది తెలుగుదేశంపార్టీనే మీఅందరి లెక్కలు తేలుస్తామని వార్నింగ్ ఇవ్వడం విశేషం.

## ఆర్‌టీసీ డ్రైవర్‌పై జరిగిన దాడికి నిరసనగా కలెక్టర్‌కి వినతి

**నెల్లూరు అర్బన్, అక్టోబర్31, ప్రభాతవార్త** ఆర్‌టీసీ డ్రైవర్‌పై జరిగిన దాడికి నిరసనగా దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ కె.హ రినారాయణన్‌కు మంగళవారం కలెక్టరేట్లో ఆంధ్ర ప్రదేశ్ ఎన్.జి.ఓ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నెపల్లి పెంచలరావు, కార్యదర్శి నాయుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని కోరామన్నారు.



## నాగులవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష




**బిట్రగుంట, అక్టోబరు 31 ప్రభాతవార్త** బోగోలు మండలం నాగులవరం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవానికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా వుండాలన్నదే ఆయన ఆశయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురిని ఆయన పలకరించి వారి ఆరోగ్యంపై ఆరా తీశారు. ఐసిడిఎస్ స్టాల్స్‌ను పరిశీలించి గర్భవతులకు, బాలింతలకు జగనన్న పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఆయన వెంట కావలి ఆర్డీవో శీనానాయక్, ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్, మండల వైసిపి అధ్యక్షుడు మద్దిబోయిన వీరరఘు, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, సచివాలయాల మండల కన్వీనర్ కర్తం సురేంద్రరెడ్డి, ఎంపిటిసి పాపన మల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ రేగడగడ్డ రామారావు, పార్టీ నేతలు మేకల శ్రీనివాసులు, బిజ్జం శ్రీనివాసులురెడ్డి, జనపాల గోపాల్‌రెడ్డి, వైద్య సిబ్బంది, ఐసిడిఎస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపి వేమిరెడ్డి నిధులతో వికలాంగులకు బ్యాటరీ సైకిళ్ళు



**బుచ్చి అక్టోబర్ 31 ప్రభాతవార్త** గడగడపకు కార్యక్రమంలో భాగంగా వికలాంగులందరు బ్యాటరీ ట్రైసైకిళ్ల ఇవ్వమని కోరడం జరిగింది అందుకు నేను వందసైకిళ్ళు వరకు ఇవ్వడం జరిగింది. ఇంకా కావాల్సి ఉం డగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని తమ పౌండేషన్ ద్వారా 25 సైకిళ్ళు ఇవ్వమని కోరగా స్పందించిన ఆ యన 8.5 లక్షలతో 25 బ్యాటరీ సైకిళ్ళు ఇవ్వడం జరిగిందని అందుకు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలందరి ఆశీస్సులు జగన్‌మోహన్‌రెడ్డికి ఉందని అన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ మోహన్‌రెడ్డి పీఠం ఎక్కబోతునా న్నరని దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నగర చైర్‌పర్సన్ మోర్ల సుప్ర జ,డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు,డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్,ఇందుకూరుపేట నాయ కులు కళ్యాణ్‌రెడ్డి, యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి ,జొన్నవాడ దేవస్ధానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు , తహసిల్దారు సుధీర్,ఎంపిడిఓ పెంచలశ్యామ్,కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ,వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి,వైస్ చైర్మన్ షేక్ షాహుల్, టౌన్‌అధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండల కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి,కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం, పఠాన్‌నస్రీన్, చీర్లప్రసాద్‌యాదవ్,కో ఆప్షన్ మెంబర్ చీర్ల ప్రసా ద్‌యాదవ్, మోర్ల మురళీ, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, కౌన్సిలర్ కంతా అనంతమ్మ,కత్తి శ్రీదేవి ,నాగ రాజు,కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ,జొన్నవాడదేవస్ధానం ట్రస్టు బోర్డు మెంబర్లు గుంటూరు కామేశ్వ రమ్మ, రఘురామయ్య,కో ఆప్షన్ మెంబర్ షేక్‌ఇర్షాద్,బిట్రగుంటప్రమీలమ్మ,కౌన్సిలర్ రహమత్,మైనా ర్టీనా యకులు రసూల్,పఠాన్ మహబూబాషా (చాందిని),బట్టా ప్రవల్లిక,బట్టా విల్సన్, కోవూరు నాయకులు పచ్చి పాల రాధాకృష్ణారెడ్డి ,మవూరులు శ్రీనివాసులురెడ్డి వైసిపినాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ



**బుచ్చి అక్టోబర్ 31 ప్రభాతవార్త** జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ చేయాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ తెలిపారు.బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో 7 వవార్డు కౌన్సిలర్ షేక్ .షకిలాబేగం,8 వవార్డు కౌన్సిలర్ పఠాన్ నస్రీన్ ఆద్వర్యంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె మాట్లాడుతు ఈ కార్యక్రమం వల్ల పేద ప్రజలందరికి ఉచితంగా కార్పోరేట్ వైద్యం అందుతుందని అన్నారు. ప్రజలందరు కూడా దీనిని సద్వినియోగం చేసుకుంటున్నారని ఆమె హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కౌన్సిలర్ షేక్ షకిలాబేగం మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏది చేసినా ఒ చరిత్ర అని అన్నారు.ఈకార్యక్రమం ద్వారా పేద ప్రజలందరికి ఆరోగ్యం అందుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ శంకుతలమ్మ సూచనల మేరకు అంగన్‌వాడీ కార్యకర్తలు హాబీబున్నీసా, ప్రమీలా, రాజమ్మ, మల్లికలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించిన చైర్‌పర్సన్ ,కౌన్సిలర్లు, అధికారులు వారిని అభినందించారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్ రహమత్‌భాషా, రాచూరు సత్య నారాయణ,డాక్టర్ అల్లాబక్ష్, పఠాన్‌మహబూబాషా (చాందిని),డాక్టర్లు,సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పాల్గొన్నారు.

## రౌడీలకు కావలిని అడ్డాగా మార్చిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, అక్టోబరు 31 ప్రభాతవార్త** రౌడీలకు కావలిని అడ్డాగా మార్చిన ఘనత కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి దక్కిందని బిజెపి రాష్ట్ర సహాయ ట్రెజరర్, కందుకూరి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ కందుకూరి వెంకట సత్యనారాయణ ధ్వజమెత్తారు. కావలి ప్రాంతంలో ఆర్టీసీ డ్రైవర్‌పై జరిగిన దాడికి, బిజెపి నేతలకు ఎటువంటి సంబంధం లేదన్నారు. బిజెపి నేతలపై నిందలు వేస్తూ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడటం దుర్మార్గమన్నారు. కావలి నమస్కార్ సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీ డ్రైవర్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సిద్దాంతపరమైన జాతీయ భావాలు కల్గిన బిజెపిని విమర్శించే స్థాయి ఈ ఎమ్మెల్యేకి లేదన్నారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి పాలనలో రౌడీలు పెట్రేగిపోతున్నారన్నారు. అధికారం వున్నా రౌడీయిజాన్ని అణిచివేయలేని దుస్థితిలో వున్నాడన్నారు. 30 సంవత్సరాల తన రాజకీయంలో ఇటువంటి దారుణాలు, దుర్మార్గాలు చూడలేదన్నారు. కలికి యానాదిరెడ్డి, గొట్టిపాటి కొండపనాయుడులతో రాజకీయ సహచరులుగా పనిచేశానన్నారు. వారు ఎప్పుడు రౌడీయిజాన్ని ప్రోత్సహించలేదన్నారు. ఈ ఎమ్మెల్యే పాలనలో బాలకృష్ణారెడ్డినగర్‌లో రౌడీలు దారుణంగా దౌర్జన్యం చేశారన్నారు.కావలి అన్నపూర్ణ మార్కెట్ ప్రహరీ గోడను బుల్‌డోజర్లతో ధ్వంసం చేశారన్నారు. ముసునూరులో ఎన్టీఆర్ విగ్రహ మెడకు ఉరేసి ధ్వంసం చేయడం జరిగిందన్నారు. కావలి పట్టణ నడిబొడ్డున అమృత పథక ఫైలాన్‌ను ధ్వంసం చేసిన చరిత్ర వుందన్నారు. అభివృద్ధిని వదిలేసి పోలీస్ కేసులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. రాజకీయాలు శాశ్వితం కాదన్నారు. రైల్వే గేటు, తుమ్మలపెంట రోడ్డు, ముసునూరు రోడ్డు అభివృద్ధి లేక ఎమ్మెల్యే చేతగానితనాన్ని వెక్కిరిస్తున్నాయన్నారు. అక్రమ మట్టి, ఇసుక, గ్రావెల్‌లు దోచుకోవడంలోనే నిమగ్నమయ్యారన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు జగన్ పేరు పెట్టుకొని పంపిణీ చేయడం దుర్మార్గమన్నారు. కావలిలో ఆర్టీసీ డ్రైవర్‌పై జరిగిన దాడి పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు కఠిన చర్యలు గైకొనాలన్నారు. బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు భరత్ పట్ల అవాకులు,చెవాకులు పేలడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ సమావేశంలో బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచర్ల మురళికృష్ణనాయుడు వైసిపి పాలనపై విరుచుకుపడ్డారు. ఎన్టీఆర్ కుమార్తె పురంధేశ్వరని విమర్శించే స్థాయి వైసిపి నాయకులకు ఎక్కడిదన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డిలపై ఆయన విమర్శలు గుప్పించారు. ఈ సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, బిజెపి నేతలు అంచిపాక కమల, పూనూరు మాధవిరెడ్డి, సి.వి.సి.సత్యం తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడుకు బెయిల్ రావడంతో నిజం గెలిచింది



**కావలి, అక్టోబరు 31 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరు కావడంతో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం కావలి ఎన్టీఆర్ విగ్రహం వద్ద అంబరాన్నంటేలా సంబరాలు చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాలేపాటి మా ట్లాడారు. చంద్రబాబు విడుదలతో నిజం గెలిచిందన్నారు. రానున్న ఎన్నికలలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కుతారన్నారు. తెలుగుదేశం పాలనలో వైసిపి నాయకులకు వడ్డీతో చెల్లిస్తామని హెచ్చరికలు చేశారు. జై బాబు, జైజై బాబు, నిజం గెలిచింది, టిడిపి పార్టీ వర్దిల్లాలి, మాలేపాటి నాయకత్వం వర్దిల్లాలంటూ నినా దాలు చేశారు. పెద్దఎత్తున బాణాసంచా పేల్చి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, జ్యోతిబాబురావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు. కావలి టిడిపి కార్యాలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు మాలేపాటి నాయకత్వంలో ర్యాలీగా తరలివెళ్లారు.

**18వ వార్డులో సంబరాలు** చంద్రబాబునాయుడుకి బెయిల్ రావడంతో కావలి పట్టణ 18వ వార్డులో తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ శానం హరి ఆధ్వర్యంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి నాయకత్వంలో మంగళవారం సంబరాలు చేశారు. ఐస్ ఫ్యాక్టరీ సెంటర్, రాము టీ స్టాల్ సెంటర్లలో స్వీట్స్ పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు. భారీ కేక్‌ను కట్ చేసి అందరికి పంపిణీ చేశారు.

## 17 మంది లబ్దిదారులకు 24 లక్షలు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



**కావలి, అక్టోబరు 31 ప్రభాతవార్త** 17 మంది లబ్దిదారులకు 24 లక్షల రూపాయల చెక్కుల్ని కావలి ఎమ్మె ల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అందజేశారు. ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం సాయంత్రం లబ్దిదా రులకు సియం సహాయ నిధి చెక్కుల్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన పట్ల రాష్ట్ర ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నా రన్నారు. అన్ని వర్గాల వారి అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని సంక్షేమ పథకాలా ఫలాలను అందజేస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, పందిటి కామరాజు, జంపాని రాఘవులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు బీదను కలిసిన కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి, అక్టోబరు 31 ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావును దగదర్తి మండలం దామవరం బియంఆర్ ఫ్యాక్టరీలో మంగళవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిని డాక్టర్ బీద మస్తాన్‌రావు సాదరంగా ఆహ్వానిం చా రు. అనంతరం కావలి నియోజకవర్గంలోని పలు సమస్యలను చర్చించారు. ఈ కార్యక్రమంలో దగదర్తి ఎంపిపి తాళ్ళూరు ప్రసాద్‌నాయుడు, మాజీ ఎయంసి చైర్మన్ దేవరాల సుబ్రమణ్యం, జెసిపి కావలి మండల కన్వీనర్ నాగన్నగారి శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు కందుల శ్రీనివాసులు, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐదు మందికి సియం సహాయ నిధి చెక్కులు పంపిణీ



**బిట్రగుంట, అక్టోబరు 31 ప్రభాతవార్త** బోగోలు మండలానికి చెందిన 5 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సుమారు 8 లక్షల రూపాయలు చెక్కులను కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మంగళవారం అందజేశారు.వీరిలో బోగోలుకు చెందిన ఉల్చి కోటేశ్వరరావుకు అత్యధికంగా 7 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

## కావలి ప్రభుత్వ వైద్యశాలకు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



**కావలి, అక్టోబరు 31 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలోని ప్రజలకు వసతులతో కూడిన మెరుగైన వైద్యాన్ని అందించాలనే సంకల్పంతో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కావలి ముసునూరు టోల్‌ప్లాజా సమీపంలో నూతనంగా ప్రభుత్వ వైద్యశాల కోసం మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్, తహశీల్దార్ కె.మాధవరెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు చెన్ను ప్రసాద్‌రెడ్డి, నాగన్నగారి శ్రీనివాసులు, కందుల శ్రీనివాసులు, తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## నిజమే గెలుస్తుందని మరోసారి రుజువైంది

**నెల్లూరు అక్టోబర్ 31, ప్రభాతవార్త-వైద్యం** నలభై ఐదేళ్ళ రాజకీయ జీవితంలో ఏనాడూ తప్పు చేయని వ్యక్తి చంద్రబాబునాయుడని అందులో ఎలాంటి అతిశయోక్తి లేదని అందుకు నిదర్శనం ఆయనకు బెయిలు రావడమే నిదర్శమని, ఎప్పటికైనా నిజమే గెలుస్తుందని అని అనడానికి ఇదే తార్కాణమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చంద్రబాబుకు బెయిల్ మంజూరు కావడంతో రాష్ట్రవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయన్నారు. సీఎం జగన్ వ్యవస్థలను ప్రభావితం చేస్తూ 52రోజులపాటు చంద్రబాబుని జైలు నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారన్నారు. అక్రమ అరెస్టు, నిర్బంధం ద్వారా చంద్రబాబు అంటే ఏమిటో, తెలుగురాష్ట్రాల అభివృద్ధిలో ఆయన పాత్ర ఏమిటో, ప్రజల గుండెల్లో ఆయన స్థానం ఏమిటో బోధ పడిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు మాత్రమే సిఐడి పనిచేస్తోందని ఆయన ఆరోపించారు.

## ఓటర్ డ్రాఫ్ట్ రోల్‌పై ఎన్నికల సంఘం నిర్ధేశాలను పాటించండి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్31,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో జనాభా నిష్పత్తికి తగ్గట్టుగా యువతను ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రణాళికాబద్దంగా చర్యలు చేపట్టాలని ఎన్నికల సంఘం నిర్ధేశాలను పటిష్టంగా పాటించాలని ఎన్నికల అధికారులను కమిషనర్ వికాస్‌మర్మత్ ఆదేశించారు. ఎన్నికల అధికారులు,సూపర్‌వైజర్లు,బూత్‌లెవల్ అధికారులతో స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్హులైనవారందరినీ ఓటర్లుగా నమోదు చేయాలని,క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా రూపొందించడంలో బి.ఎల్.ఓలు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్ర పరిధిలో బౌండరీస్ కచ్చితంగా నిర్ణయించుకుని,జనాభా నిష్పత్తి,లింగ నిష్పత్తి,కొత్త ఓటర్ల నమోదు,వివిధ క్లయిములను పారదర్శకంగా పరిగణించాలని ఆదేశించారు.ఓటర్లను పోలింగ్ కేంద్రంలో బదిలీ చేసే సందర్భంలో కుటుంబ సభ్యుల వారీగా ఉన్న ఓట్లను విడదీయవద్దని,జనాభాకు తగ్గట్టుగా ఓటర్ల నిష్పత్తిని తక్కువగా ఉన్న ప్రాంతాలలో నిష్పత్తిని సమం చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్యాలయానికి పంపించే తొలగింపు ఫారం7 ను సరైన రిమార్క్స్‌తో పాటు తప్పనిసరిగా సాక్షి సంతకాన్ని కూడా సేకరించాలని సూచించారు.నగరపాలక సంస్థ పరిధిలోని 6,7,8 క్లైయిమ్ ఫారాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సూచించిన గడువులోగా పరిష్కరించాలని కమిషనర్ సూచించారు.ప్రతి పోలింగ్ బూత్‌లో మౌళిక సదుపాయాలు కల్పించి,ఓటర్లకు అవసరమైన అన్ని వసతులను కల్పించాలని కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో ఏఈఆర్ఓలు నిర్మలానంద బాబా,దేవికుమారి,దశయ్య,.ధనుంజయులు,ఈ.డిటి మాధవి,చక్రపాణి,సూపర్వైజర్లు బూత్‌లెవల్ అధికారులు,ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాబ్ మేళా రేపే



**ఆత్మకూరు, అక్టోబర్31,ప్రభాతవార్త :** నిరుద్యోగ యువత కోసం ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో దివంగత పరిశ్రమల శాఖామంత్రి మేకపాటి గౌతంరెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆత్మకూరు ఇంజనీరింగ్ కళాశాల కేంద్రంగా 29కంపెనీల సహకారంతో 2వేల పైచిలుకు ఉద్యోగాలు కల్పించేందుకు 2వ తేదీ జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ప్రముఖ కంపెనీలైన సైయంట్, సెంచరీప్లైబోర్డ్స్ (ఇండియా)లిమిటెడ్ , బ్రిటానియా ఇండస్ట్రీస్ , బ్రిగేడ్‌ఎంటర్‌ప్రైజెస్ తదితర 29కంపెనీల వారు 2వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయన్నారు. జాబ్‌మేళాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ , బిటెక్, ఐటిఐ, డిప్లమో, ఎంబిఏ ఫైనాన్స్, డిప్లమో ఇన్ మెకానికల్, బిటెక్ మెకానికల్ వరకు విద్యార్హత ఉన్న యువతీ యువకులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగ యువతీ యువకులు 2వ తేదీ ఉదయం 9గంటల నుండి ఆత్మకూరు లోని ఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాలలో ఆయా కంపెనీల వారు నిర్వహించే జాబ్ ఇంటర్వ్యూల్లో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందవచ్చన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్ళి ఇంటర్వ్యూలకు వ్యయ ప్రయాసలకు ఓర్చి నియోజకవర్గ యువతీ యువకులు స్థానిక ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి నిర్వహిస్తున్న ఈ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్‌మేళాకు హాజరయ్యే వారికి మధ్యాహ్న భోజన సదుపాయం కూడా కల్పించనున్నారు.

## రీసర్వేను పరిశీలించిన ఆర్‌డిఓ మధులత



**అనుమసముద్రంపేట, అక్టోబర్31,ప్రభాతవార్త :** ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.మధులత మండల కేంద్రమైన ఏఎస్‌పేట తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె రీసర్వే డేటాను విఆర్ఓ లాగిన్‌లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సతీష్, ఆర్ఐ రవితేజ, విఆర్ఓలు , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో సత్తా చాటిన వివేకానంద విద్యార్థులు



**నెల్లూరు, అక్టోబరు31 ప్రభాతవార్త-విద్య** విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన డిగ్రీ ద్వితీయ, నాల్గవ సెమిష్టర్ ఫలితాల్లో నగరంలోని స్థానిక వివేకానంద కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. ద్వితీయ సెమిష్టర్ బిఎస్సీ విభాగంలో వి.సుహారిక 9.98శాతం, ఎం.కామాక్షి9.75శాతం, ఆర్.శ్రీకావ్య 9.68శాతం సాధించారు. అలాగే బికాం విభాగంలో ధనలక్ష్మీ ప్రియ 9.6శాతం, కె.సమూల్‌రాజ్9.5, ఎస్ పావని 9.2శాతం, ఎస్.దిల్‌షాద్9.2శాతం సాధించి సత్తా చాటారు. బిసిఏ విభాగంలో ఐ.సంధ్య9.33శాతం, వై.గాయ త్రి 9శాతం, ఎస్‌కే.ఇర్ఫానా 8.91శాతం కైవశం చేసుకున్నారు. నాల్గవ సెమిష్టర్ బిఎస్సీ విభాగంలో పి.హేమ 9.85శాతం, పి.భువనేశ్వరి 9.59శాతం, వి.అజిత 9.51శాతం, బికాం విభాగంలో ఎస్‌కే.నౌహీద్‌బాను, 9శాతం, ఎస్.సోహన్‌వర్మ 8.86శాతం, సిహెచ్.భిందుమాధవి 8.91శాతం, బిసిఏ విభాగంలో ఎన్.భూమిక9.26శాతం, ఎస్‌డి.నుర్‌సత్ 9.18,ఎస్.స్పందన 9.8శాతం, ఎం.శ్రీ కావ్య 9.4శాతం సాధించి ప్రతిభ కనపరిచారు.ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు స్థానిక కళాశాలలో మంగళవారం అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రాధాకృష్ణ, ప్రిన్సిపాల్ వి.ప్రభాకర్‌లు ఈ సందర్భంగా మాట్లాడుతు తమ విద్యార్థులు యూనివర్శిటీ స్థాయిలో అన్నీ విభాగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించటం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషిచేస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ శ్రీకర్‌రెడ్డి, రమణ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో అంబరాన్నంటిన సంబరాలు



**నెల్లూరు అక్టోబర్ 31, ప్రభాతవార్త-వైద్యం** చంద్రబాబు నాయుడు మంగళవారం జైలు నుంచి విడుదలైన సందర్భంగా నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీఎత్తున్న బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

**పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో సంబరాలు** నగరంలోని గోమతి నగర్‌లో ఉన్న పొంగూరు నారాయణ గోమతి క్యాంపు కార్యాలయంలో చంద్రబాబునాయుడు జైలు నుంచి విడుదలైన తరుణంలో బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాన్ని ఎక్కువరోజులు నిర్బంధంలో ఉంచలేమని, అది నేడు చంద్రబాబు విషయంలో నిజమైందన్నారు. రాజకీయ కక్షతో, కుట్ర పూరితంగానే చంద్రబాబుని అరెస్టు చేసి, జగన్ జైలు కు పంపించాడని ఆయన ఆరోపించారు. రాష్ట్రమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా చంద్రబాబు బెయిలుపై విడుదల అవ్వడంతో టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభి మానులు, ప్రజలు సంబరాలు జరుపుకుంటున్నారన్నారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో నిజాయితీప రుడైన చంద్రబాబుని జగన్ అవినీతిపరులు అడ్డుకోలేరన్నారు. త్వరలోనే టీడీపీ అధికారంలోకి రానుందని అందులో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



**సైదాపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఊటుకూరు సచివాలయం పరిధిలో ఉన్న పొక్కందల, పెరుమాళ్లపాడు గ్రామాల్లో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్తూ ఆయా కుటుంబ సభ్యులతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం ద్వారా పొందిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ బుక్‌లెట్‌ను లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అర్హులైన లబ్దిదారులకు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు, తహశీల్దార్ శ్రీనివాసులు, మండల వైసీపీ అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్, మండల జేసీఎస్ కన్వీనర్ గుంటమడుగు శ్రీనివాసరాజు, వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు వరదబండి ప్రభాకర్‌రెడ్డి, పెరుమాళ్లపాడు గ్రామసర్పంచ్ నందిమండలం గీత, సచివాలయ కన్వీనర్లు నందిమండలం ప్రసాద్‌రాజు, మాములూరు వెంకటరమణయ్య, వైస్ ఎంపీపీ భాస్కరరావు, సొసైటీ అధ్యక్షులు శివకుమార్, నాయకులు నందిమండలం అభిరాజ్, కమలపూడి సుబ్బారెడ్డి, రామ్‌గోపాల్‌రెడ్డి, పోలేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.